తన ఆగడాన్ని భారత [illegible] దురాక్రమణచేత [illegible], అక్కడనుంచి [illegible]ది. భారతదేశం తన భూభాగ [illegible]కి ప్రవేశిస్తు [illegible] కంటుకంగానే గాక తలకొట్టివేసినట్లు కూడా వుంది. ఇంతవరకుమెత్తగావున్న భారతదేశం ఈ పని చేయడం ఏమిటి? ఇది ఎంత సాహసమని భావించి చైనా ఏప్రిల్ 30న తన కోపాన్ని తాపాన్ని వెళ్లక్రక్కుతూ ఒకఅధికారపణపత్రం పంపింది. అంతేగాక, తన గస్తీలను తిరిగి త్రిప్పడం మొదలు పెట్టగలనని బెదిరించింది. ఈ గస్తీలు తిరగనిది ఎప్పుడు? వీలు చిక్కినప్పుడల్లా దురాక్రమణ సాగించనిది ఎప్పుడు? కాబట్టి ఈ బెదిరింపులకు ఇంకో అర్థం వుంది. అది ఏమంటే, పెద్ద ఎత్తున సైన్యాన్ని నడిపిస్తామని బెదిరించడం.

దీని అర్థం ఇది కాబట్టే, రాజ్యసభలో ప్రధానమంత్రి "చైనా బెదిరింపులకు భయపడేది లేదు. మేము ఎక్కడ వున్నామో అక్కడేవుంటాము" అని స్పష్టంగా, గట్టిగా ప్రకటించారు. అంటే ఇప్పుడు చైనా తన బెదిరింపులను గుణావు చేసుకోవలసిన స్థితిలో పడుతున్నది. బెదిరింపులు బెదిరింపులుగా వున్నంతవరకు చైనాకు ఎటువంటి ఇబ్బంది లేదు. భారతదేశం మొత్తగా మాట్లాడినంతవరకు బెదిరింపులు చైనాకు కొంతవరకు ఫలితం చేకూర్చిపెట్టాయి; ఇప్పుడు "నీవు చేసుకు నే దేమిటో చేసుకో; మేము చేయగల్గింది మేము చేసుకుంటాము" అనే వైఖరి భారతదేశం ప్రకటించే సరికి, చైనా తన బెదిరింపులను కార్యరూపంలో పెట్టడమో లేక, దురాక్రమణకు దిగినట్లు ఒప్పుకొని వెనుకకు మళ్లడమో చేయవలసివున్నది. ఈ సందర్భంలో ఈ సరిహద్దుల విషయంలో భారతదేశం వైఖరిని [illegible] గమనించదగిన విషయం. అంతేగాక చైనా ఈ సరిహద్దుల వ్యవహారంలో పాకిస్తాన్‌తో చర్చలకు దిగడానికి ప్రయత్నించడం ఆ దేశం బలహీనతను, కూట తంత్రాన్ని తెలియజేస్తున్నదేశాని ఒక పెద్ద దేశానికి వుండవలసిన నీతిని, నియమాన్ని ఎంతమాత్రం తెలియజేయడం లేదు. స్వార్థంకోసం కమ్యూనిస్టు దేశాలు-ముఖ్యంగా చైనా వంటి దురాక్రమణబుద్ధిగల కమ్యూనిస్టు దేశాలు-ఎటువంటి వంటి కుటిలనీతికి, అంతర్జాతీయ ధర్మవిరుద్ధప్రవర్తనకు వ్యతిరేకంగాపోగలవో చైనా ఈ వైఖరి వలన వ్యక్తం అవుతున్నది.

అమెరికా నిర్ణయం; "నాటో" హర్షం

వాషింగ్టన్, మే 6: ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థకు ("నాటో") రక్షణ అవసరాలకు పరిపోను ఆయుధాస్త్రాలను సమకూర్చుటకు అమెరికా చేసిన నిర్ణయాన్ని "నాటో మంత్రిమండలి" హర్షించినట్లు పేర్కొన్నది. నిలువడిన అభిప్రాయపడ్డ దీనిని మే 4వ ప్రారంభించారు. శ్రీ ఎస్. ఎం. కుక్కా సమావేశాలకు అధ్యక్షత వహించారు.

పశ్చిమలో పొలాండ్ రష్యన్ ఆధీనంపై పనులనుంచి తొలగించిన పని వారిని పనులలో చేర్చుకోవాలని యీ సమావేశం తీర్మానించింది. హెచ్ దాదాపు జంటనగరాన్ని "పెరిగిన నగరంగా చేయాలని నిర్ణయం ద్వారా అభివృద్ధి పనులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ కుక్కా తిరిగి అధ్యక్షులవుగాను, శ్రీ లాజ్కారీ కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

ఆఫ్రికాలో వర్ణ వివక్షత లేని విశ్వవిద్యాలయ స్థాపనకు నిశ్చయం

లండన్, మే 6: వర్ణ వివక్షతకు తావులేని ఒక విశ్వవిద్యాలయాన్ని ఆఫ్రికా భూభాగంపై నెలకొల్పుటకు నిశ్చయించినట్లు ఉత్తర రోడీషియా జాతీయ కాంగ్రెసు ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపి తిరిగి వెడుతున్నారు. పశ్చిమ సోలన్ బాలా వరకు పూర్తి యాయని అయన పల్లడించారు. ఈ విశ్వవిద్యాలయం ఏయే పండితులు పని చేయగలరో శ్రీ కాండా వివరించలేదని తెలుస్తోంది.

ఇంకా ఒకరిద్దరు క్యాబినెట్ మంత్రులు

కేంద్రంలో నియమితులయ్యే

సూచన: కృష్ణమాచారికి అవకాశం

న్యూఢిల్లీ, మే 6: కేంద్ర మంత్రి మండలిలో ఇంకా ఒకరిద్దరు కాబినెట్ హోదా మంత్రులు నియమించబడవచ్చునని, అంతకు మించి మంత్రులు సంఖ్యను పెంచే ఉద్దేశం ప్రధానికి లేదనీ తెలిసింది.

ప్రధాని ఆజ్ఞలను అంగీకరించి శ్రీ టి. టి. కృష్ణమాచారికి మంత్రి మండలిలో చేరేటట్లయితే ఆయా మంత్రులశాఖలు పునఃపంపిణీ చేయబడవచ్చును.

నేడు నియమింపబడిన ఇద్దరు సహాయ మంత్రులు, పదిమంది ఉపమంత్రులు మంగళవారంనాడు పదవీ స్వీకారం చేయవచ్చునని తెలిసింది.

ఈ కొత్త నియామకాలలో ఒక ప్రత్యేకత ఏమిటంటే, దక్షిణాదివారు ఎక్కువమంది వుండటం. మద్రాస్ వారు ముగ్గురు, ఆంధ్రులనుంచి ఒకరు, బొంబాయి నుంచి ఇద్దరు ఈ జాబితాలో వున్నారు. మరొక విశేష మేమిటంటే వీరంతా కూడా పదేపదే ఎన్నికవుతున్నవారు. శ్రీ అలగేశన్, శ్రీమతి మరగతంచంద్రశేఖర్ మినహా మిగతా అంతా కొత్తవారు. ఆ ఇద్దరూ 1952-57 సంవత్సరాలలో కేంద్రంలో ఉప మంత్రులుగావున్నారు. 57 ఎన్నికలలో ఓడిపోయి, పెండ్లాడి ఎన్నికలలో మళ్లీ గెలుపొందారు.

డాక్టర్ డి. ఎస్. రాజు, శ్రీ తాజి సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసినప్పుడు కర్నల్ హోదాలో శేషాద్రి స్వాధీన ప్రభుత్వం [illegible] శ్రీ సి. ఆర్. [illegible] డాక్టర్ కె. పి. రామస్వామి అయ్యర్ పుత్రుడు.

ఇండోనీషియా డచ్చి చర్చలు

త్వరలో ప్రారంభమయే అవకాశం

ఎథెన్స్, మే 7: పశ్చిమ ఇరియన్ విషయమై ఇండోనీషియా, నెదర్లాండ్స్ ప్రతినిధుల రహస్య సంప్రతింపులు మళ్లీ త్వరలోనే ప్రారంభం అయే అవకాశం వున్నదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, నెదర్లాండ్స్ విదేశాంగమంత్రి జోసెఫ్‌లన్స్, జాలోహాటమి సమావేశానికి ఇక్కడికివచ్చివున్నారు. వీరిరువురూ ఈ ఇరియన్ సమస్య గురించి కూడా చర్చించినట్లు తెలిసింది.

ఉప్పరపాలెంలో కొట్లాట

11 మంది స్త్రీలతో సహా 29 మందికి తీవ్రగాయాలు

నిడదోలు, మే 7: అక్కడికి మూడు మైళ్ళలోని ఉప్పరపాలెం గ్రామంలో రెండువర్గాలమధ్య ఈనెల 1 వ తేదీ ఉదయం జరిగిన కొట్లాట ఫలితముగా 11 మంది స్త్రీలతో సహా 29 మందికి తలలపై తీవ్రగాయాలు తగిలాయని, వారిని నిడదోలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారని తెలియవచ్చింది. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా వుందిట. ఉభయవర్గాలవారు రాళ్లు, కట్టెలు, గొడ్డళ్ళు విచ్చలవిడిగా వినియోగించారని తెలుస్తున్నది. ఆదివారం రాత్రి ఒక గడ్డివామి కాలిపోవటమే ఈ కొట్లాటకు కారణమని తెలుస్తున్నది. పొన్నూరు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

హైదరాబాద్ ఏ తరగతి నగరం చెయ్యాలి

మధ్యరైల్వే మజ్‌దూర్ సంఘం తీర్మానం

హైదరాబాద్, మే 6: మధ్యరైల్వే మజ్‌దూర్ సంఘం యొక్క కేంద్ర కార్యనిర్వాహకవర్గం, ప్రధానమంత్రి ఉభయసభలకు చెందిన ప్రతినిధులు మాడుగోలపాటు యిక్కడ సమావేశమయ్యారు. కేంద్ర కార్యనిర్వాహక వర్గంనుంచి 280 మంది ప్రతినిధులు, ప్రధానమండలినుంచి 500 మంది ప్రతినిధులు యీ సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి దీనిని మే 4వ ప్రారంభించారు. శ్రీ ఎస్. ఎం. కుక్కా సమావేశాలకు అధ్యక్షత వహించారు.

అమెరికా నిర్ణయం; "నాటో" హర్షం

వాషింగ్టన్, మే 6: ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థకు ("నాటో") రక్షణ అవసరాలకు పరిపోను ఆయుధాస్త్రాలను సమకూర్చుటకు అమెరికా చేసిన నిర్ణయాన్ని "నాటో మంత్రిమండలి" హర్షించినట్లు పేర్కొన్నది. దీనిని మే 4వ ప్రారంభించారు. శ్రీ ఎస్. ఎం. కుక్కా సమావేశాలకు అధ్యక్షత వహించారు.

పశ్చిమలో పొలాండ్ రష్యన్ ఆధీనంపై పనులనుంచి తొలగించిన పని వారిని పనులలో చేర్చుకోవాలని యీ సమావేశం తీర్మానించింది. హెచ్ దాదాపు జంటనగరాన్ని "పెరిగిన నగరంగా చేయాలని నిర్ణయం ద్వారా అభివృద్ధి పనులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ కుక్కా తిరిగి అధ్యక్షులవుగాను, శ్రీ లాజ్కారీ కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

శ్రీ జయప్రకాశ్

టాంగన్యీకాకు వెడుతూ మధ్యలో మకాం

కైరో, మే 6: సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ టాంగన్యీకాకు వెడుతూ మధ్యలో నే దిక్కడ కాసేపు ఆగారు.

అఖండ ఆఫ్రికా నాయకుల అత్యవసర సమావేశం వందకొని, టాంగన్యీకాకు వెడుతున్నామని శ్రీ జయప్రకాశ్ విమానాశ్రయంలో తెలియజేశారు. ఉత్తర రోడీషియా పరిహద్దు ప్రాంతంలో జరిగే మహాసభకు ఆయనను ప్రధాన కక్షగా ఆహ్వానించారు.

త్రివేండ్రం జైలునుంచి ఆడఖైదీల పలాయనం

—పోలీసులగాలింపు

త్రివేండ్రం, మే 7: నిన్న ఉదయం స్త్రీలు, శిశువుల అస్పత్రిలోని జైల్లోనుంచి సాహసోపేతంగా తప్పించుకు పారిపోయిన ఇద్దరు ఆడఖైదీల కోసం పట్టణపోలీసులు గాలిస్తున్నారు.

హైదరాబాద్, మే 6: అదిలాబాద్ జిల్లా ఆటవీప్రాంతములో కొన్ని కొల్పులు పూర్తిగా నిషేధించుటవలన 80 వేల మందికి పనిలేకుండాపోయింది.

కొన్ను కొల్పు అదిలాబాద్ జిల్లాలో గ్రామీణ పరిశ్రమగా పుంటున్నదని నిషేధాన్ని తొలగించి, ఈ పరిశ్రమలో వున్న వారిని ఆటవీశాఖ ఉద్యోగులు హింసించకుండా చూడాలని కోరుతూ చిన్నూరు నిరుద్యోగవర్గం పక్షాన శ్రీ రాజమల్లు ఒక ప్రకటన చేశారు.

మీరాజాతీ (17), బలిక (30) అనే పేద్దులకు ఈ ఖైదీలు వ్యభిచార నిర్మూలన చట్టంక్రింద ఇప్పటి రెండేళ్ళ ఖైదు శిక్షను గడుపుతున్నారు. వారు చికిత్సకుగాను అస్పత్రికి పంపబడ్డారని పోలీసులు తెల్పారు.

ఇదే చట్టంక్రింద నేరస్థులుగా ఎంతమంది త్రివేండ్రంలో నిర్బంధింపబడ్డారో తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వారిని పోలీసులు నిల్వచేశారు.

బ్రిటన్‌లో వ్యక్తి స్వేచ్ఛ

న్యాయపట్టం ప్రతివారికీ బ్రిటన్‌లో వ్యక్తి స్వాతంత్ర్యం సంగతిని పరిరక్షించాలి. లార్డ్ జస్టిస్ డెవ్లిన్ ఇటీవల చెప్పినట్లు, రిట్ ఆఫ్ హేబియస్ కార్పస్ అనేది ఈ రిట్. 1679 పార్లమెంట్ చట్టం ప్రకారం అమలులో ఉన్నది హేబియస్ కార్పస్. సర్ విన్‌స్టన్ చర్చిల్ అన్నట్టు "ఎంత గొప్పవాడైనా కావివ్వండి, లేదా ఎంత తక్కువవాడైనా కావివ్వండి. బహిరంగంగా చట్టం ప్రకారం న్యాయస్థానంలో తగు కారణాలను చూపించకుండా ఇంగ్లీషు వారిలో ఎవరినీ కాద్దిరోజులకంటే ఎక్కువకాలం నిర్బంధంలో ఉంచరాదని" అదేమన్నదని రిట్ ఆఫ్ హేబియస్ కార్పస్. ఇది దేశంలోని చట్టము అన్నిటిలోనూ ముఖ్యమైనది. అంతేకాదు—సమాజ వ్యవస్థ రూపమునే చాలావరకూ నిర్ణయించినది.

కనుక బ్రిటన్‌లో న్యాయ పట్టు ప్రకారం వ్యక్తికి చాలా రక్షణ ఉన్నదని చెప్పుకుందాము. చిత్రం వచ్చినట్టు అధికారులు వ్యక్తిని నిర్బంధించకుండా రక్షించునని స్వతంత్ర న్యాయస్థానాలు. స్వతంత్ర న్యాయస్థానాలని అనుకునేప్పుడు గత 250 సంవత్సరాలలో ఒక్క న్యాయమూర్తికైనా అర్హత్వ చేయడం జరగలేదని చెప్పుకుంటే చాలు మన క్రమస్థితాంశాలికి. వ్యక్తి స్వాతంత్ర్య పరిరక్షణకు అటువంటి న్యాయస్థానాలు చాలా అవసరము. అయితే బ్రిటన్‌లో వ్యక్తి స్వాతంత్ర్యము కావాలని గానీ, విధిగా గానీ పరించే అంశాలేమైనా ఉన్నవా? ఉంటే వాటిమధ్య ఎటువంటి రక్షణ కలదనే అంశమును పరిశీలించుదాము.

ఆర్థికాంశాలు

వ్యక్తి స్వాతంత్ర్యాన్ని కుదించే అంశాలలో సమగ్రంగా విదితమయ్యే ఆర్థికాంశము. అతకడమే కష్టంగా ఉంటే, పొట్టనిండే తెరువే లేక పోతే అధికారుల బెదరనుంచి ఎంత రక్షణఉన్నా, దానిని వినియోగించుకునే శక్తి ఉండదు. వ్యక్తికి 18 వ శతాబ్దంనాటి పరిస్థితులు ఎటువంటి శక్తిహీనులు వాలమంది ఉండబట్టే "స్వతంత్రుడుగా జన్మించిన మానవుడు సర్వత్రా సంకెళ్లతో ఉన్నాడు" అని జె. జె. రూసోవాపోయి ఉంటాడు. ఈ సంకెళ్లను చేదించడానికి చాలా చాలా కృషి జరిగిన తరువాతనే ఆ మాటల ప్రయోజనం ఉండకపోయినా, నాటిలో పాచురిక మాత్రం ఈ నాడు కూడా ఉపయోగపడుతుంది.

రూసో ప్రస్తావించిన తరతమ భేదాలను తొలగించి, వ్యక్తికి భద్రత యివ్వని కృషి నలికంగా తద్విరుద్ధ ప్రమాదాలు నిర్వచిస్తవి వ్యక్తికి. ప్రభుత్వ వ్యవస్థ అంత విస్తృతం కావలసి వచ్చినది మరి.

ప్రజాస్వామ్యంలో

ప్రజాస్వామ్యంలో బయటికి [illegible] ఉన్నాయి. "గ్రూప్ ప్రజల్లాలు" అనవచ్చు వీటిని. బ్రిటన్‌లో వాటికి విరుగుళ్ళు చిమిటో పరిశీలించుదాము. వీటిలో కొన్ని ప్రత్యక్షంగానూ, మరికొన్ని పరోక్షంగానూ పనిచేస్తవి. చాలా ముఖ్యమైన సమాచారం ఒక వ్యక్తికి అందకుండా చేయడం వంటివి పరోక్ష పరాధాలు. చట్టం ప్రకారం పౌరులందరూ స్వతంత్రులే. అయినా ప్రవర్తన బాగువలే ఒక సమాచారమును ఒక వ్యక్తికి అందకుండా చేయడం అసాధ్యమేమీ కాదు. ఈ పని ప్రభుత్వమే చెయ్యాలనేమీ లేదు. విజ్ఞాన ప్రకటనం కాకుండా చేసే శక్తులు చాలా ఉంటవి. నేటి బ్రిటన్‌లో వ్యక్తి ఇటువంటి అవరోధాలను ఎదుర్కొంటున్నాడా?

చట్టం ప్రకారం బ్రిటన్‌లో వ్యక్తికి చాలా భద్రత కలదని ఇప్పుడే చెప్పాము. అంతేకాదు కొన్ని శతాబ్దాలుగా స్వయం కృషి, వ్యక్తిత్వంపట్ల బ్రిటన్‌లో ప్రగాఢ వాంఛ ఉన్నది. షేక్స్‌పియర్, న్యూటన్, జేమ్స్‌వాట్, చార్లెస్ డికెన్స్—వీరందరూ ఇంగ్లీషువారే. బ్రిటన్‌లో పుట్టిన ఆట క్రికెట్. స్వప్రతిభకు పుష్కలంగా అవకాశాలున్న దేశం బ్రిటన్.

ఇంకా కొంచెం వివరంగా చెప్తాను. బ్రిటన్‌లో ఒక అంశం గురించి ఒకరు ఒక అభిప్రాయం ప్రకటించితే దానికి విరుద్ధంగా వేరొక అభిప్రాయం మదొకరి నుంచి ప్రకటితమై తీరుతుంది. పత్రికలలో సంపాదకులేఖల శీర్షిక కాకతాళీయంగా రూపొందినది కాదు.

భావ స్వాతంత్ర్యానికి రాజకీయంగా చక్కటి ఉదాహరణ 1945 పార్లమెంటు ఎన్నికలు. యుద్ధకాలంలో నాయకత్వం వహించినందుకు సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు కృతజ్ఞత చెప్పారు. బ్రిటన్ ప్రజలు. కాని, యుద్ధం తరువాతి కాలంలో పరిపాలనా నిర్వహణకు వేరే నాయకత్వం కావాలని నోటుద్వారా విజయంచేశారు బ్రిటన్ ప్రజలు.

పరిమితులు

వ్యక్తి స్వేచ్ఛ అంటే పరిధులంత కాదు. కొన్ని పరిమితులుంటయ్. "ఇతరులకు కంటుకంగా తయారుకావంతవరకూ వ్యక్తికి స్వేచ్ఛ ఉన్నదని" జాన్ స్టూవర్ట్ మిల్ ఇచ్చిన నిర్వచనము. మిల్ నిర్వచనములు క్రియా రాజ్యం నిర్వాహకుడు కృషికి దోహదపడక పోవచ్చు—కానీ, అనలు దోహదపడనవి అనేము. వ్యక్తికి, ప్రభుత్వానికి మధ్య కొన్ని సమస్యలు ఉంటనేంతవరకూ ఉపయోగపడుతవి మిల్ నిర్వచనములు.

మిల్ చెప్పిన ఈ కింది మాటలు కూడా గమనార్హములు: "మానవాళిలో ఒకే ఒకరు ఒక అభిప్రాయం కలిగిఉన్నా రనుకోండి. మిగతా అందరూ ఒక అభిప్రాయం కలిగి ఉన్నా రనుకోండి. అధికారం ఉంటే ఆ ఒక్కరూ మిగతా అందరి అభిప్రాయాన్ని కాదనాయడం ఎంత సమంజసమో ఆ ఒక్కరి అభిప్రాయమును మిగతావారు కాదనాయడం కూడా అంత సమంజసమే అవుతుంది."

పరోక్ష అవరోధాలు

ఆర్థికరంగంలో వ్యక్తి స్వాతంత్ర్యానికి రెండు పరోక్ష అవరోధా లున్నవి. మొదటిది శక్తి సామర్థ్యాలకు సంబంధించినది. రెండో అవరోధం: చాలా తక్కువ మంది సర్వ మహాశక్తితో చాలా పోయిగా జీవించుతుంటే అధిక సంఖ్యాకులు పూట గడవడం కష్టంగా ఉండే సామాజిక వ్యవస్థలోనూ, ఇంకా కొన్ని దేశాలలోనూ కొన్ని లక్షణాలు ఉన్నవి. "ఇతరులకు కంటుకంగా తయారుకావంతవరకూ వ్యక్తికి స్వేచ్ఛ ఉన్నదని" జాన్ స్టూవర్ట్ మిల్ నిర్వచనము.

శ్రీ సర్‌పాల్ గోర్‌బూత్

[భారతదేశంలో బ్రిటిష్ హైకమిషనర్]

క్షలో మన్నే అవరోధం.

రకరకాల పరిశ్రమలూ, వాణిజ్యమూ, ఉద్యోగాలూ ఉన్నవి కనుక మొదటిరకం అవరోధం అంతగా రాదు బ్రిటన్‌లో. అంత మాత్రాన ఎవరికీ విరకం ఉద్యోగం కావాలంటే అరకం ఉద్యోగం బ్రిటన్‌లో దొరుకుతున్నదని అనరాదు. అటువంటి సమాజ వ్యవస్థ నెలకొనడానికి ఇంకా చాలా కృషి జరుగవలసి ఉన్నది. అవకాశేలేదు అనే మాట లేకపోతే సామాన్యులకు సాధారణ పరిస్థితులలో ఏదో ఒక ఉపాధి దొరకాలి."

ఇక రెండో అవరోధం సంగతిని ఈ కింది వివరాలు వివరం చేస్తవి. 1939 లో బ్రిటన్ జనాభాలో అధిక సంఖ్యాకుల సగటు ఆదాయం పౌ.—125— పౌ 150 మధ్య ఉండేది. 1959 వచ్చేసరికి ఈ శ్రేణిలో ఎవరూ లేరు. అధిక సంఖ్యాకుల సగటు ఆదాయం పౌ 250—పౌ 500—పౌ 700 మధ్య ఉన్నది. అంతేకాదు. పౌ. 4,000 బూ—పౌ. 6,000 లు ఆదాయాలవారి సంఖ్య చాలా తగ్గినది. పౌ. 1,000—పౌ. 2,000 లు సంపాదించే వారి సంఖ్య ఎక్కువైనది.

అంటే వ్యక్తికి ఆర్థికస్వేచ్ఛ ఎక్కువైనది. ఈ నాడు బ్రిటన్‌లో వ్యక్తి ఆర్థికంగా అనుభవిస్తున్న స్వేచ్ఛను పైన చెప్పిన వివరాలు సమగ్రంగా తెలియజెయ్యవు. ఎందుకనంటే జాతీయ ఆరోగ్య పథకం, ప్రభుత్వం ఇచ్చే విద్యా సమర్పణ ఉపకారవేతనాలంటే వాటివల్ల వ్యక్తి ఆర్థికస్థితి పైన చెప్పిన రానికంటే ఇంకా కొంత మెరుగు పడినది. ఇంకా ఎక్కువగా ఆర్థికసమతను పెంచించే కృషి జరుగుతున్నది.

ఉద్యోగులవల్ల అవరోధాలు

ఎగుడు దిగుళ్లను పరిచేయడానికని ప్రభుత్వం నియమించే ఉద్యోగులవల్ల వ్యక్తి స్వాతంత్ర్యానికి కొత్త ప్రమాదాలు పొంచుకుని వచ్చినవి. ప్రభుత్వమీమా, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు వంటి వాటిని నిర్వహించే నందర్భంలో సివిల్ అధికారుల సంఖ్య ఎక్కువవుతుందనేది తెలిసిన సంగతే. వ్యక్తులు సంప్రదాయంగా చేసే చాలా పనులకు సంబంధించే నిర్ణయాలు ఉద్యోగులు చేయవలసి వచ్చినది. అటువంటి నిర్ణయాలవల్ల జరిగే అన్యాయాలను నివారించి న్యాయం జరిగించడానికి బ్రిటన్‌లో ట్రిబ్యునల్స్ ఉన్నవి. అయితే యీ అప్పీళ్ల పద్ధతిని మరి కొన్ని సాగించితే మొత్తం పరిస్థితి వత్తిడి చేటు జరుగుతుంది.

వ్యక్తి స్వేచ్ఛకు [illegible] అమలుజరిపే పద్ధతి—ఎక్కువ ప్రాధాన్యత [illegible] త్వరగా పనులు జరిగే పద్ధతి బ్రిటన్‌లో చాలావరకూ అయ్యవచ్చునని మనుకుంటాము.

కొద్దిమందివల్ల ఒత్తిడి

పారిశ్రామికవిప్లవం తొలిదశలో బ్రిటన్ మాత్రమే, ఇంకా కొన్ని దేశాలలోనూ కొన్ని లక్షణాలు [illegible] ఉపయోగపడతాయా?

రెండో అవరోధం: చాలా తక్కువ మంది సర్వ మహాశక్తితో చాలా పోయిగా జీవించుతుంటే అధిక సంఖ్యాకులు పూట గడవడం కష్టంగా ఉండే సామాజిక వ్యవస్థ [illegible] ఈ ప్రతిపాదనను పరిశీలించి తప్పక ఈ ప్రాంతపు రైతులకు ఈ కష్టనష్టములు పడి, ప్రయోజనము పొందుదురని పెంచివ్రాయినవారు. అందుకై, దీని ప్రాథమిక పరిశీలనకూడా జరిగి సాంకేతికనిపుణులు ఆమోదాలు కూడా పొందినటువంటివికిడి.

ఆంధ్రదేశపు తలచిన పని ఎప్పుడూ, ఎన్ని ఆటంకములు వచ్చినా, అత్యవసరముతో ఎదుర్కొని దానిని సాధించేవారు. అటువంటి మహనీయులు ధృష్టిలో పెట్టుకొని గదా! తత్ఫలితగా ఈ కార్యక్రమము జయప్రద మగునని, ఈ ప్రాంతవాసులు కన్న కలలు నెరవేరగలవనే ఉండిపోయినది.

ఇప్పుడు ఆంధ్రదేశపు ప్రథమ ముఖ్యులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, వారి గురుతుల్యులు మాలు ప్రకారం, ఈ "శారదానది" పైని రైతాంగపద్ధ గాని, ఈ "పెన్నా కాలువ" పద్ధ గాని, రిజర్వాయరు నిర్మించవలసిన పర్వలు గైకొని, ఈ ప్రాంతవాసుల చిరకాల వాంఛను నెరవేర్చి, కరువు కాటకములు నుండి రక్షించుటకు శాశ్వత నీటి వనరులు కల్పించవలసినదిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమమును అతి త్వరలో శ్రీ రెడ్డి గారు చేపట్టి, అటు గురుభక్తిని, ఇటు ప్రజా సమస్యలయందు వారికున్న అనక్తిని నిరూపించుకొందురనుటలో సందేహము లేదని నిశ్చయిస్తూ యున్నారను.

(కొత్తపలుకు) వి. రామచంద్రరావు.

* * *

లేఖలు

శారదానదిపై రిజర్వాయర్

అయ్యా,

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం మొదలు బదిన జిల్లాగా ప్రభుత్వమువారు పరిగణించుచున్నారు. అందులో గోదావరి, కృష్ణ వరవుకోట లాంటివి ఎటువంటి నీటి వనరులు లేక మెట్ట ప్రాంతపు భూములు రైతులు, వరుణదేవుని కరుణ కటాక్షము లపై భారంమే, ప్రతి సంవత్సరం తాము పెట్టిన పెట్టుబడి దక్కునా? తెచ్చిన బుణము తీర్చగలమా? అనే మానసిక వ్యధతో పతమతమగుచుండుటవల్ల, శరీర దారుఢ్యము గూడా సన్నగిలుచున్నది. పర్వము, పడి, పంటలు పండి, చేతికి వచ్చినా పరిశేదా, ఇంకా పంచత్సరం ప్రభుత్వంవారి కమ్మవాధకు, ఋణబాధలోకై, ఈ రైతులు పరు అగుచున్నారు. ఆ భగవంతుడికే తెలియాలి.

ఈ పరిస్థితి నుండి ఈ రెండు జిల్లాల ప్రజలు విముక్తి పొందుటకుగాను, కోడూరం తాలూకా "రైవాడ" వద్ద "శారదా" నదిపై ఒక రిజర్వాయరు నిర్మించవలసినదిగా ఈ ప్రాంత రైతులు ప్రభుత్వానికి అనేక విధముల మొరపెట్టుకొన్నారు. "మెట్టవారి ముందు శంఖము పూదినట్లు" గా ప్రభుత్వానికి ఈ నిర్వాగస్థుల ఆక్రందన వినబడి యుండలేదు? మరి వినినట్లు, ఉపేక్ష వహించేరో ఇదమిద్ధముగా చెప్పి చెప్పుట కష్టతరము.

ప్రస్తుత ప్రజాపాలకులు, అనేకమైన వీటి పనులు కష్టములకు ప్రాధాన్యత ఇస్తూ, ఈ కష్టములను, అందులోను మెట్టమీద ఈ ప్రాంతపు ఈ నిర్వాసితులకై ఎందుకు ఇంత తీవ్రమైన చేయవలసివచ్చినదో, ఈ ప్రాంతవాసులకు బోధపడ్డట్టుగా ఉన్నది.

కే. కే. ఆంధ్రదేశపు శృంగవరపుకోట తాలూకా [illegible] జిల్లా అరకులోయ, కామనకోట మొదలైన పల్లెలు ప్రభుత్వమువారు పరిగణించి తప్పక ఈ ప్రాంతపు రైతులకు ఈ కష్టనష్టములు పడి, ప్రయోజనము పొందుదురని పెంచివ్రాయినవారు. అందుకై, దీని ప్రాథమిక పరిశీలనకూడా జరిగి సాంకేతికనిపుణులు ఆమోదాలు కూడా పొందినటువంటివికిడి.

ఆంధ్రదేశపు తలచిన పని ఎప్పుడూ, ఎన్ని ఆటంకములు వచ్చినా, అత్యవసరముతో ఎదుర్కొని దానిని సాధించేవారు. అటువంటి మహనీయులు ధృష్టిలో పెట్టుకొని గదా! తత్ఫలితగా ఈ కార్యక్రమము జయప్రద మగునని, ఈ ప్రాంతవాసులు కన్న కలలు నెరవేరగలవనే ఉండిపోయినది.

ఇప్పుడు ఆంధ్రదేశపు ప్రథమ ముఖ్యులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, వారి గురుతుల్యులు మాలు ప్రకారం, ఈ "శారదానది" పైని రైతాంగపద్ధ గాని, ఈ "పెన్నా కాల

పన్నులవిధానం క్రమబద్ధం చేసేందుకు ప్రణాళికసంఘం

శాసనసభ, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గసమక్షి సమావేశంలో సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: ఆర్థికాభివృద్ధి అవసరాలకు ధనము సేకరించవలసిన అవసరము వున్నప్పటికి జనముమీద అనవసరమైనభారము పడకుండా ప్రభుత్వము శ్రద్ధవహించాలని కొంతమంది సభ్యులు సూచించారు. అంతేగాక రిటర్నుబుకౌయిలు (రు 18 కోట్ల వరకు వుంది)ను శీఘ్రంగా వసూలు చేయుటకు పూనుకోవాలనికూడా కోరారు.

ఇవాళ ఉదయం గాంధీభవనములో జరిగిన శాసనసభా కాంగ్రెస్, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గముల ఉమ్మడి సమావేశములో ఈ అభిప్రాయాలు వెల్లడించబడినాయి. సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు అధ్యక్షతవహించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇతర మంత్రులు సమావేశానికి వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇకముందు ఉమ్మడి సమావేశాలు విధానాలగూర్చి చర్చించే నిమిత్తము జరుగగలవని అన్నారు.

నదీజలాల వివాదము, విద్యుచ్ఛక్తి కొరత, ప్రణాళికా పథకాల అమలుకు దవసేకరణలాంటి, రాష్ట్రము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి ప్రస్తావించి, సలహాలు ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రి సభ్యులను కోరారు.

ఆతరువాత జరిగిన చర్చలో శ్రీయుతులు వి. బి. రాజు, కె. వి. రంగారెడ్డి, పి. తిమ్మారెడ్డి, వాసుదేవనాయక్, ఎస్. ఆర్. వెంకటేశం, తాటికొండ వీరరాఘవులు, గోకా రామలింగం, వి. ముత్యాలరావు, శేలం సిద్దారెడ్డి, అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సమగ్రముగా వివరించారు. ప్రభుత్వము రు 20 కోట్లు ఓవర్‌డ్రాఫ్టు తీసుకోవలసి వచ్చిందని తెలియచేసి తృతీయప్రణాళికా కాలములో పన్నులద్వారా 40 నుంచి 45 కోట్లు రాబట్టవలసిన అవసరము వున్నదన్నారు.

అవసరమైన పన్నులతో జనముపై భారము వేయకూడదని, పథకాల అమలులో దుబారాతగ్గించి ప్రభుత్వము పొదుపుపాటించాలని కొంతమంది సభ్యులు సూచించారు. పన్ను విధింపుకు ఒకపద్ధతి వుండాలన్నారు. రాష్ట్రంలో భూమిశిస్తు కొన్నిచోట్ల యకరానికి రు 26 వరకు కొన్నిప్రాంతాలలో రు 10 లు మాత్రమే వుందనీ, పన్నువిధింపులో సమానత్వము వుండాలని అన్నారు.

భిక్షయంపన్నుతో పాటు, పన్నులవిధింపును ఒక పద్ధతిలోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రజలసంఘమును నియమించాలనిసూచించారు. పరవలసినహింపనుండి తిప్పించేందుకుగాను సింగిల్ పాయింటు టాక్సు వసూలు చేయాలన్నారు.

నిర్ణయానికి వచ్చేముందు ఈమూడు పలను జాగ్రత్తగా పరిశీలిస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు.

పెంద ఆరోగ్యశాఖ ఉపమంత్రిగా నియమితులైన కల్నల్ డి ఎస్. రాజు

విజయవాడనుండి విమాన వేళలు

అక్టోబరునుండి మార్పు సంభవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 4: ఇక్కడినుండి హైదరాబాదు - విశాఖపట్నాలకు ప్రస్తుతం వున్న విమానవేళలను వచ్చే అక్టోబరునుంచి మార్పుచేయడం సంభవమని, ప్రజల ఇక్కట్లను భారతీయ విమానసంస్థ గమనిస్తుందని, గతి పాయంత్రం పౌరవిక గోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుతూ భారతీయ విమానసంస్థకు చెందిన శ్రీ ఎస్. కృష్ణారావు అన్నారు.

సభకు శ్రీ ఎస్. రామకృష్ణ అధ్యక్షతవహించారు. శ్రీ ఆర్. వి. రాఘవరావు అతిథిని పరిచయం చేశారు.

విమానాలను నడపటానికి అమితమైన ఖర్చులవుతున్నందున, విమానాలపై ప్రయాణాలరేట్లు హెచ్చుగా వున్నప్పటికీ, ప్రజలలో విమాన ప్రయాణాభిరుచి కలుగజేసేందుకు కన్సెషన్ టికెట్లను భారతీయవిమానసంస్థ యిచ్చే ఏర్పాటును చేయవచ్చునని కూడా శ్రీ ఎస్. కృష్ణారావు అన్నారు. ప్రయాణీకుల సంక్షేమానుబట్టి, విమానాలు రెండుమార్గాలు తిరగటానికి బదులు ఎక్కువసార్లు తిరిగేట్లుచేసే పిలుంటుందనికూడా అయన అన్నారు. శ్రీ ఎం. గోపీనాథ్ వందన సమర్పణ చేశారు.

సింగరేణి కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి అరెస్టు

కొత్తగూడెం, మే 6: సింగరేణి బొగ్గుగనుల కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కొమరయ్యను, మరో 6 మందిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

ఇటీవల బొగ్గుగని కార్మికులలోని రెండువర్గాలవారిమధ్య జరిగిన సంఘర్షణల సందర్భంగా వీరిని అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

సంగ్రహ వార్తలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6: ముస్లిం ధర్మదాయాల (వకఫ్స్) విచారణకు నియమించిన కమిషనరీకు తెలంగాణా ప్రాంతముపైన మాత్రమే అధికారము వుంటుందని ప్రకటించబడింది.

* * *

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకా పెద్దమిడుతూరు గ్రామములో ఒక పరిశీలనకు, ఒక వ్యవసాయంపనికి, 22 ఇళ్ళకు, 20 వీధిదీపాలకు విద్యుత్ సరఫరాచేసే ప్రతిపాదనను ఎలెక్ట్రిసిటీబోర్డు ప్రధాన ఇంజనీరు ఆమోదించి మొత్తముమీద ఖర్చుల నిమిత్తము రు 28,120 లు మంజూరు చేశారు.

* * *

కొన్ని తరగతుల నేరాలను వ్యయముగా పట్టుకొని విచారించే అధికారం తూర్పుగోదావరిజిల్లా, పైనా గ్రామ పంచాయతీకోర్టుకు ఇవ్వబడింది.

* * *

డోర్నకల్లులో నివసించే పౌరులు ఉండి ఏప్రిల్ 1 నుంచి అర్థసంవత్సరానికి రు 2 నుంచి రు 75 వరకు వృత్తిపన్ను వసూలుచేయాలని పురపాలక సంఘం నిశ్చయించింది.

* * *

కార్మికుల కోర్కెలను యజమానుల దృష్టికి తెచ్చేనిమిత్తము మే 7 వ తేదీ మండే అసమ్మతివారము జరపాలని ప్రొగ్రామ్లు కార్పొరేషన్ మజ్దూర్ సభ శ్రీ ఎల్. నారాయణ్ అధ్యక్షతనున 2 వ తేదీన జరిగిన సమావేశములో నిశ్చయించారు.

* * *

ఎర్రగడ్డలో కలేరాకు షెడ్డు నిర్మించే నిమిత్తము హైదరాబాదు కార్పొరేషన్ రు 18,500 లు మంజూరు చేశారు.

* * *

పంజగుట్ట ప్రాంతము పేరును 'ప్రకాశనగర్' గా మార్చగోరుతూ ఆ ప్రాంతవాసులు కార్పొరేషన్‌కు విన్నవించుకున్నారు.

* * *

గాంధీ వైద్య కళాశాల భవన నిర్మాణమునకు సహజీవివిరోధులలోని ఒక బృందమును నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

* * *

మూసాపేట్‌లోని రామకృష్ణ సినిమాట్సు కార్మికులకు కలవుల విషయంలో ఏర్పడిన వివాదమును పరిష్కారము నిమిత్తము హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానమునకు పంపారు.

* * *

వ్యభిచార నిరోధక చట్టముక్రింద 8 వ నగర మాజిస్ట్రేటు శ్రీమతి దయాదేవి అన్నపూర్ణ అనే యువతికి రెండు రోజులు శిక్షవిధించారు. పంచాయితీ ఆఫీసు దగ్గర తాగుడు పనిచేస్తూ వుండగా ఈమెను అరెస్టు చేసినట్టు సబ్ ఇన్‌స్పెక్టరు అల్లుల్ హఫీజ్ న్యాయస్థానానికి తెలియచేశారు. పేరుస్థురాలు నేరాన్ని అప్పుకున్నది.

తెనాలి, మే 2: తెనాలి తాలూకా అంగలకుదురు పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ ముసునూరు రామకోటయ్య (E4) ఏప్రిల్ 27 వ తేదీన స్వర్గస్థులైనారు. ఇరువురు కొడుకులు, 7 గురు కుమార్తెలు భార్య ఉన్నారు. (వ్య.వి.)



ఏప్రిల్ 22 వ తేదీన శ్రీశైలం వెళ్ళిన సందర్భంలో బర్లొట్టి చెంచు కాలనీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి చెంచుపిల్లలు వందనము అర్పిస్తున్నప్పటి చిత్రం.

భూమిశిస్తును 7 కోట్లకు హెచ్చించే ఆలోచన

శాసనసభ కాంగ్రెసుపక్షంచే ప్రభుత్వప్రతిపాదనలపరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెసు పక్ష సభ్యుల సమావేశము ఇవాళ సాయంత్రము 4 గంటలకు గాంధీ భవనములో జరుగుతుంది. ఈ సమావేశములో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో భూశిస్తు సమన్వయ ప్రతిపాదనలపై చర్చ జరిగే అవకాశమున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

భూమిపన్ను ఎలా వుండాలన్న దానిపై "అంతర్ రామన్ సంఘం" వారు కొంతకాలము క్రితము ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించి వున్నారు. ఇప్పుడు ప్రభుత్వానికి భూమిశిస్తులవల్ల దాదాపు 10 కోట్ల రూపాయలు ఆదాయము వస్తోంది. ఈ ఆదాయాన్ని కొన్ని కోట్లు పెంచడానికి ప్రభుత్వము వద్ద కొన్ని ప్రతిపాదనలే ఆలోచనలో వున్నట్లు తెలుస్తోంది.

భూమిశిస్తు సమన్వయము చేసే విషయము తీవ్రమైన ఆలోచనలో వున్నదని ఈ మధ్య రెవిన్యూశాఖామంత్రి పత్రికల వారితో చెప్పి వున్నారు. ఇది 5 కోట్లనుంచి 7 కోట్లవరకు పెంచే ఆలోచన కూడా వున్నదంటున్నారు. ఈ సందర్భములో రెవిన్యూ బోర్డు అధికారులతో సమాలోచనలు కూడా చేశారు.

ఇప్పుడు ఉదాహరణకు కోస్తాజిల్లాలో యకరానికి రు 20 లు పన్ను వున్నచోట మరో రు 10 లు పెన్నులద్వారా పెన్నించవలసి వస్తోంది. కొద్ద సంవత్సరాలక్రితమే రూపాయికి ఆరు అణాల చొప్పున వీటి తీరువా పెంచారు. ఇప్పుడు రూపాయికి మరో పాళాలు పెంచితే యకరానికి మొత్తము పెన్నులతోపాటు ఎంత పెంచవచ్చునన్న విషయం ఆలోచనలో వున్నట్లు కనీసము యకరానికి ఎంత పెంచాలనేది పరిశీలిస్తున్నట్లు చెపుతున్నారు. తెలంగాణాలో కొన్నిచోట్ల ఆంధ్రప్రాంతము కంటె పన్నులు ఎక్కువగా వున్నవని దానిని తిరిగించాలని ఆంధ్రాకోరి వున్నది. సాయంత్రము ఈ చర్చ జరిగేటప్పుడు కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రజాభిప్రాయాన్ని ఎంతవరకు వెల్లడిస్తారో వ్యక్తముకాగలదు. ఉదయం గాంధీభవనములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గము శాసనసభా కాంగ్రెసుపక్ష కార్యవర్గము రెండు సమావేశమైనవి.

రవీంద్రనాథ్ టాగూర్ కళాశాల

రాజధానిలో ఏర్పాటుకు సన్నాహాలు

హైదరాబాద్, మే 4: చార్మినార్ ఎదుట ఉండే పౌరుల సౌకర్యార్థము పబ్లిక్ మా సమీపములో రవీంద్రనాథ్ టాగూర్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు.

గతవారం భవనాలు, రహదార్ల శాఖ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్‌అలీఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశములో ఈ నిర్ణయం జరిగింది.

ఈ కళాశాలకు పోషకులుగా ఉండవలసిందిగా గవర్నరు శ్రీ బీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ముఖ్రంజా బహదూర్ రాకుమారుని కోరాలని కూడా ఆ సమావేశములో నిర్ణయమైంది. నియమావళి తయారుచేయుటకు ఒక ఉపసంఘమును, ఆర్థికసంఘమును ఏర్పాటుచేశారు.

ఈ కళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అనుబంధించాలని కూడా నిశ్చయించారు.

ఈ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఒక సంఘం ఏర్పాటు చేశారు.

అధ్యక్షుడు: శ్రీ నూర్ అహమ్మద్ ఆలీఖాన్, ఉపాధ్యక్షులు: ధర్మాదాయాల మంత్రి శ్రీమతి సదాలక్ష్మి శ్రీ సి. శ్రీరాములు, కార్యదర్శి: శ్రీ రామచంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎం. వి. నరసింహారావు, శ్రీ కమందేవు, రాజ్‌పాల్ మార్వాయూసఫ్ అలీబేగ్, కోశాధికారి: శ్రీ వై. లింగారెడ్డి.

పగటిదొంగతనం 8 రోజుల జైలుశిక్ష

హైదరాబాదు, మే 3: కత్తిని చూపించి భయపెట్టి పట్టపగలు దొంగతనాలు చేసిన యూనివుద్దీన్ అనే వానిని 8 రోజులు పోలీసు రిమాండులో ఉంచాలని ఎనిమిదవ నగర మేజిస్ట్రేటు శ్రీమతి దయాదేవి నిన్న ఆదేశించారు. కేసు దర్యాప్తు జరుగుతోంది.

భారతదేశానికి అమెరికా చేస్తున్న ఆర్థికసహాయం

బొంబాయిలో గాల్‌బ్రెత్, రస్క్‌ల చర్చలు

బొంబాయి, మే 7: భారతదేశానికి ఇచ్చే ఋణసహాయం విషయమై ముఖాముఖ సమావేశమై చర్చించుకోగల అవకాశాలనుగూర్చి నేడు అమెరికా అంతరంగికవ్యవహారాలమంత్రి, శ్రీ డీన్‌రస్క్, భారత్ లోని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రేత్ చర్చించారు.

శ్రీ రస్క్ కొద్ద దీనికి ఇదివరకూ న్యూఢిల్లీలో కాంటాక్టుజ్ విమానాశ్రయంలో స్వల్పకాలం ఆగారు.

శేబుల్ ద్వారా కొనివాషింగ్టన్‌కు వెళ్ళటం ద్వారా కొని భారత్, అమెరికా మధ్య జరుగుతున్న వ్యవహారాలను చెలుకుకోవటంకన్నా ఈ ముఖాముఖి సంప్రతింపులే ఫంక్షనికరంగా వున్నాయని శ్రీ గాల్‌బ్రేత్ పత్రికా విలేఖరులకు వెల్లడించారు.

తింపులగూర్చి శ్రీ రస్క్ వివరంగా తెలియచేశారని రాయబారి చెప్పారు. చైనా గురించిగాని మరెట్టి విషయాన్నిగూర్చికాని తాజా పరిస్థితులపై చర్చించలేదని వారు తెల్పారు.

శ్రీ రస్క్ ఇటీవల తాము జరిపిన సిక్కిం, భూటాన్ పర్యటనగూర్చి వివరంగా తెలియచేశారని కొలంబోలో అంతర్జాతీయ ప్రాంతాలను పర్యటించివచ్చిన తొలి రాయబారి రేవన్ లోగాల్ అన్నారు.

శ్రీ డీన్‌రస్క్ ప్రయాణం

బొంబాయి, మే 7: నేడు అమెరికా స్వదేశీవ్యవహారాలమంత్రి, శ్రీ డీన్ రస్క్ కాంటాక్టుజ్ విమానాశ్రయంలో స్వల్పకాలం ఆగివతిరస్కార సింగపూర్ సమీపంలోని కొకాస్ దీవికి ప్రయాణమైనట్లు తెలిసింది.

దాదాపు 1000 పేలని విషవాయు బాంబులు

బ్రిటిష్ సముద్రతీరానికి రాక

లండన్, మే 7: ద్వితీయ ప్రపంచయుద్ధ ప్రయోగాల్లో సముద్రంలో పడిన సుమారు 1000 పేలని విషవాయు బాంబులు గత రెండువారాలలో వేల్సులోని గ్లామోర్గన్ తీరానికి కొట్టుకొనివచ్చినట్లు ఇచటి యుద్ధకార్యాలయం నిన్న ప్రకటించింది.

'ఉత్పలమాల' పద్య గ్రంథం విడుదల

హైదరాబాద్, మే 5: సర్వపాహితి సమితి, ఆంధ్ర విశ్వాపాహితి యాజమాన్యమున గురువారంనాడు జరిగిన వుత్సవంలో మద్యనిషేధ శాఖమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు శ్రీ పుత్పల సత్యనారాయణాచారి రచించిన 'ఉత్పలమాల' అనే పద్యగ్రంథమును విడుదల చేశారు. సభకు శ్రీ కిరుసు సీతాపతి అధ్యక్షతవహించారు.

యం. పద్మజ, ఇందిరలచే ప్రార్థన అయినతరువాత సమితి కార్యదర్శి శ్రీ టి. వి. భద్రరాజు సదస్యులకు స్వాగతము చెప్పారు.

'మనరాష్ట్రంలో బాలసాహిత్యము శైశవావస్థలోనే వుందనీ, పిల్లలను మానవ సమస్యలను గ్రహించగలిగేటట్లు శిక్షణనిచ్చి ఉత్తమపౌరులుగా స్వీకరించుటకు సంసిద్ధులుగా తయారు చేయాలనీ' శ్రీ అప్పారావు చెప్పారు.

శ్రీయుతులు దివాకర్ల వెంకటావధాని, దాశరథి, పోతుకూచి సాంబశివరావు, గ్రంథముగూర్చి మాట్లాడారు.

గ్రంథకర్తను శ్రీయుతులు దాశరథి, యం. బలరామాచారి అభినందించారు. డా॥ రామరాజు, డా॥ పి. ఎస్. ఆర్. అప్పర, తాపీ ధర్మారావు, బోయి భీమన్న, పరాయితము కృష్ణమూర్తి శాస్త్రి శ్రీ సత్యనారాయణాచారికి శుభాకాంక్షలు తెలిపారు.

అభినందనలకు సమాధానమిస్తూ గ్రంథరచనకు తోడ్పడిన డాక్టర్ జి. వి. పీతాపతి శ్రీ వాగిరెడ్డి, చక్రపాణి గార్లకు శ్రీ సత్యనారాయణాచారి కృతజ్ఞత తెలియచేశారు.

రష్యాలో మేలిరకం కొత్తనూనె గని

మాస్కో, మే 7: కోలెండా పరగణా పశ్చిమ ప్రాంతంలో మేలిరకపు భారీతైల సంపద కొత్తగా కనుగొనబడిందని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది. త్వరలో భారీప్రమాణంలో వుత్పత్తి ప్రారంభము వుతుందని టాస్ తెల్పింది. భారీ ప్రకృతివాయువే సంపదలుకూడా కనుగొనబడినట్టు టాస్ ప్రకటించింది.

వాతావరణం

మద్రాస్, మే 7: వచ్చే 24 గంటల్లో తెలంగాణా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లలో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చును. మద్రాస్‌లో పొయంత్రం లేదా రాత్రిపూట చినుకులు పడవచ్చు. అనంతపురం, కడపలలో అత్యధికోష్ణం 40 డిగ్రీలు నమోదు అయింది. ధర్మవరం గోడ్డులో 2 సెంటిమీటర్ల వాన పడింది.

కామన్వెల్తులోని కొత్త ఆఫ్రేషియా రాజ్యాలు

కమ్యూనిజంవైపు మొగ్గటంలేదని డంకన్ శాండీస్ వెల్లడి

లండన్, మే 5:

కామన్వెల్తులోని కొత్త ఆఫ్రేషియాసభ్యులు కమ్యూనిజంవైపు మొగ్గుచూపుతున్నారనుకోవటం కేవలం పొరపాటు అనీ, వారి సానుభూతి, ఆశలూ పాశ్చాత్యులవైపే అధికంగా ఉన్నాయనీ తమ విశ్వాసం అనీ బ్రిటన్ కామన్వెల్తు సంబంధాలశాఖ కార్యదర్శి శ్రీ డంకన్ శాండీస్ నేడు కన్సర్వేటివ్‌పార్టీ కామన్వెల్తుసమావేశంలో వెల్లడించారు.

జాతీయసమైక్యతామండలి ప్రథమ సమావేశం

జూన్ 2, 3, తేదీలలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 7: జాతీయ సమైక్యతామండలి ప్రథమ సమావేశము జూన్ 2, 3 తేదీలలో జరుగుతుందని స్థానీయాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

గత సెప్టెంబరులో జాతీయ సమైక్యతా మహాసభ జరిగిన తరువాతజాతీయ సమైక్యతామండలిని ఏర్పాటుచేయబడినదని శ్రీ ఎం. పి. భార్గవ సమాధానమిస్తూ, ప్రధాన విషయాలు ఏవీ లేకుండానే హిందీవ్యాప్తమాత్రం అనీ, రాష్ట్రప్రభుత్వము అనుసరిస్తున్న త్రిభాషా పథకము చాలామంచిదని విద్యామంత్రి శెప్పారు. హిందీకి నిరసనలు తెలిపిన దక్షిణాది మహాపురుషులు తెలిపిన దక్షిణాది మహాపురుషులు వున్నారనీ అతడు ఏకత్వమునకు విదరగనమని శెప్పారు.

సమావేశానికి దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి అధ్యక్షతవహించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. సుందరకృష్ణ మూర్తి ప్రారంభము శెప్పారు. కార్యదర్శి శ్రీ పి. ఆర్. జగన్నాథరావు నివేదిక సమర్పించారు.

అరవరకతిమండి హిందీని నేర్చాలనీ, 10 వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణతకు హిందీలో 30% కనీసమార్కులు గా నిర్ణయించాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

బంధనంచేటుకంటేమండలి నిశ్చార్థులు అనుట జరిగేటుకంటే రాష్ట్రసంఘాలను ఏర్పరిచే విషయము మండలి సమావేశంలో పరిశీలించబడుతుంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ జాతీయ సమైక్యతామండలి సభ్యులు. మనము యీ మాటనను యింకా పరిశీలించవచ్చు.

జాతీయ సమైక్యతా మహాసభ నిర్ణయాలపేరకు, భాషాసమస్యకు సంబంధించినవరకు చాలా చర్చలు తీసుకొనబడినవి. ముఖ్యంగా భాషా అల్పసంఖ్యాకవర్గాల వారికి సంబంధించిన సమస్యలను పరిశీలించుటకు ఒక సంఘం నియమించబడినది. ఆ సంఘ సమావేశములో తీసుకున్న నిర్ణయాలను వివిధ రాష్ట్రప్రభుత్వాలు అమలు పరుస్తున్నవి. దేశంలో జాతీయ సమైక్యతకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ముఖ్యము. జాతీయ సమైక్యతను పెంపొందించుటకు ఆ సంస్థ ఏర్పడినప్పుడు మహాసభ కేటాయించిన జాతీయ సమైక్యతా మహాసభకు ఆహ్వానించబడలేదు.

ఉపయోగం



కాశ్మీర్ సరిహద్దుపై చైనా పాక్ చర్చ:

భారతఆధిపత్యంలో జోక్యంపెట్టుకోవడమే

ఆయూబ్‌తో లోగడ జరిపిన చర్చల సరళిపై లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 7:

ఆక్రమిత కాశ్మీర్, సింకియాంగ్‌లమధ్య తమసరిహద్దును నిర్ణయించుకొనటంగూర్చి పాకిస్తాన్, చైనాప్రభుత్వాలు ఇటీవల ప్రకటించడము, కాశ్మీరుపై భారత సార్వభౌమాధికారంలో ఆ రెండుదేశాలు జోక్యంచేసుకోవడమేనని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

తమ రెండు దేశాల మధ్య సరిహద్దు యిదివరకెప్పుడు నిర్ణయించబడి వుండలేదని, యిప్పుడు నిర్ణయించదలచామని చైనా, పాకిస్తాన్ ప్రభుత్వాలు చేసిన ప్రకటన చూస్తే, ఒకానొక పరిస్థితిని ఆసరాగా తీసుకునేందుకు సమయానుకూలంగా, ఆ రెండు దేశాలు ప్రయత్నిస్తున్నట్లున్నదంటూ శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు.

పాకిస్తాన్ పర్యటన సందర్భంలో పాకిస్తాన్ ఆక్రమంగా ఆక్రమించుకున్న కాశ్మీర్, చైనాలమధ్య సరిహద్దు విషయమై శ్రీ అయూబ్ ఖాన్‌తో నేను పూర్వకంగా చర్చించాను. సరిహద్దు విషయంలో తీసుకొనే చర్య, భారత్ తీసుకునే చర్యకు అనుగుణంగా వుండాలనే దృష్టిలో శ్రీ అయూబ్ ఖాన్‌తో ఆ సరిహద్దు సమస్యను చర్చించాను. సరిహద్దు పరిస్థితికి సంబంధించిన వాస్తవిక విషయాలు పాకిస్తాన్ అధికారులకు పూర్తిగా తెలియవని వారు చర్చల సందర్భంలో తెలిపింది. పాకిస్తానికంటే భారత్ కే ఎక్కువ వాస్తవిక విషయాలు తెలుసునని కూడా అనిపించింది.

శ్రీ అయూబ్ ఖాన్‌తో చర్చలు జరిపినప్పటికీ, పలుకారణాలవల్ల పాకిస్తాన్, చైనాలు ఈ సరిహద్దు నిర్ణయ విషయమై ఒప్పందానికి రావడం దురదృష్టకరము. ఇది, కాశ్మీరుపై భారత్‌కుగల చట్టబద్ధమైన హక్కులలో చైనా, పాకిస్తాన్‌లు రెండూ జోక్యం కల్పించుకోవటమే.

హోమ్ బరూవా: సరిహద్దు విషయం చైనా పేరుగా పాకిస్తాన్‌తో నే తేల్చుకోలేని నిశ్చయించడం, కాశ్మీర్‌పై పాకిస్తాన్ చైనురిని చైనా మాట్లాడుకోవడం అంగీకరించటమే నని చెప్పకోవచ్చా?

నెహ్రూ: పూర్తిగా అలా చెప్పకోకూడదనుకుంటాను. ఎందుచేతనంటే, భారత - పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ వివాదము

కాశ్మీర్ పై మండలిచర్చవల్ల తలెత్తిన విషయాలు

ఢిల్లీ తిరిగివచ్చిన మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 6: భద్రతామండలిలో కాశ్మీర్ పై జరిగిన చర్చవల్ల విషయాలు కొన్ని మీమాంసయని విదేశాంగమంత్రి శ్రీ కృష్ణమీనన్ పేర్కొన్నారు అన్నారు.

భద్రతామండలి చర్చలో పాల్గొని నేటిసాయంత్రం రాజధానికి వచ్చిన శ్రీ మీనన్ విమానాశ్రయంలో కలుసుకున్న విలేఖరులు చర్చలఫలితి మేమిటని ప్రశ్నించగా శ్రీ మీనన్ విషయాలు వివిధ పక్షాల వారికి కాశ్మీర్ సమస్యపై తమ తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం కలిగించింది. అంతికన్నా ఆ కార్యక్రమం జరుగుతుండినందుకన్నా కమిటీకి అని ప్రశ్నించారు.

శ్రీ మీనన్ విమానం దిగినవెంటనే విలేఖరులు చుట్టుముట్టటం గమనించి కాశ్మీర్ పై నేను చాలకాలం ప్రసంగించాను. అది చాలదా" అని ధాటిగా అన్నారు.

విలేఖరి: అత్యవసరమైన ఇతరవిషయాలు చూడవలసి ఉన్నందున తిరుప ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలన పని న్యూయార్క్ లో ప్రకటించారు. కదా-ఆ అత్యవసర విషయాలేమిటో తెలుసుకోవచ్చా?

శ్రీ మీనన్: నేను పార్లమెంటు సభ్యుణ్ణి, ప్రభుత్వ సభ్యుణ్ణి. అనేక విషయాలున్నాయి. కాశ్మీర్ చర్చను ఒకరోజు కేటాయించారు. కొంతకాలం మాత్రమే అక్కడ ఉండగలనని భద్రతామండలికి నేను తెలియచేశాను.

విమానాశ్రయంలో శ్రీ మీనన్ కు కేంద్రమంత్రి శ్రీ మూలచంద్, రాజ్యసభ ఉపసభాపతి శ్రీయుత నైలెట్ అయ్యా, త్రివిధ సేనాధులూ స్వాగతం ఇచ్చారు.

కాశ్మీర్ వివాదం అంటూ కానే లేదు

బొంబాయి, మే 6: కాశ్మీర్ సమస్యను కొందరు భారతీయులే కాశ్మీర్ వివాదంఅని ప్రస్తావించటం శోచనీయమని రక్షణమంత్రి శ్రీ మీనన్ నేడిక్కడ అన్నారు. 'కాశ్మీర్ విషయాన్ని మనవాళ్లే వివాదం అని ప్రస్తావిస్తే కాశ్మీర్ లో మన స్థితినిగురించి విదేశీయులకు అప్పించటం కష్టమౌతుంది. సమస్యను వివాదం అని పిలవటం కేవలం ప్రచారపు పెత్తుగడ. ఉదాసీనతవల్ల కానీ, అమాయకత్వం వల్ల కానీ ఈ విదేశీ ప్రచారాన్ని భారతప్రజలు గ్రహించి అంగీకరించరాదు. కాశ్మీర్ విషయంలో మనకు వివాదంఅంటూ ఏమీ లేదు. ఈ సమస్యపై మన విధానం సుస్పష్టంగా ఉంది. భారత్ లో కాశ్మీర్ విలీనం సమగ్రమైంది. ఈ దేశంలోని ఏ శక్తీ దానిని సూచ్యజాలదు. ఈ సమస్యను పరిశీలించేటప్పుడు భారత్ పాకిస్థాన్ లను సమస్థాయిలో పరిగణించరాదు. పాకిస్థాన్ మన ప్రాంతాలను దురాక్రమణ చేసింది. దానిని కొనసాగిస్తున్నది. వ్యాయశాస్త్రరీత్యా, రాజకీయంగా కాశ్మీర్ స్థితి ఏదైనా కావచ్చు కాని భారత్ పాకిస్థాన్ పై తానుగా యుద్ధానికి పూనుకోలేదు. కాని ఆక్రమిత కాశ్మీర్ లో ఏమిజరిగినా దాని ప్రభావం ఈ దేశంపై ఉంటుందని పాకిస్థాన్ను హెచ్చరిస్తున్నాను. ఏ పరిస్థితిలోనూ ఈ విషయంలో భారత్, సమస్థితిత్వాన్ని అంగీకరించదు' అని శ్రీ మీనన్ అన్నారు.

కాశ్మీర్ సంఘం వారిచ్చిన విందులో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ పై విధంగా అన్నారు. ఈ విందుకు మహారాష్ట్ర గవర్నర్ శ్రీ సుబ్బరాయన్, ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చౌహాన్ తదితరులు ప్రముఖులూ హాజరైనారు.

భద్రతామండలిలో శ్రీ మీనన్ భారత్ పక్షాన చేసినవాదాన్ని హర్షిస్తూ డా॥ సుబ్బరాయన్, శ్రీ చౌహాన్, డా॥ ఎ. వి. బాలిగారు ప్రసంగించారు.

నామ్‌థా నగరంలో తీవ్ర సంఘర్షణ

కమ్యూనిస్టుదళాల దాడి ప్రభుత్వసైనికుల పరారి

వియన్‌టియేన్, మే 6: లావోస్ కు ఉత్తరభాగంలోవున్న నామ్‌థా అనేనగరం పై కమ్యూనిస్టు సైనికదళాలు దాడిజరిపాయని వారి సెదురొక్కలేక ప్రభుత్వ దళాలు నగరాన్ని వదలి జారిపోయాయని అమెరికా విదేశాంగశాఖ నేడిక్కడ ప్రకటించింది.

ఇంతకటుదిట్టంగా దాడి ఎప్పుడూ జరిగివుండలేదని వ్యాఖ్యానించారు. అమెరికన్ మిలటరీ సలహాదారులు హెలికాప్టర్ లో వెళ్ళిపోయారని తెలియజేశారు. ప్రభుత్వసైనికులు ఎంతో తీవ్రంగా పోరాడిన ప్రయోజనం లేకపోయిందని, ఇక నగరాన్ని వదలి పారిపోవడం తప్ప వేరే గత్యంతరం కనపడలేదని వల్లడించారు.

ఈ వుదయం 8 గంటలకు సర్వసన్నాహంతో దాడి మొదలైనట్లు ప్రారంభిమయిందని తెలుస్తోంది. ఇంత తీవ్రమయిన దాడి ఇటీవల ఎప్పుడూ జరుగలేదని అనుకుంటున్నారు.

లావోస్ రాజధాని దర్శలకు లువాంగుపుచింగ్ కు విచ్చేసిన-జెనీవా సభ సహాధ్యక్షుడు శ్రీ మాల్కిమ్ మాక్డొనాల్డ్ సందర్శన ఈ దాడి కొంత బాధ్యత వహించగచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

చనిపోయినవారి సంఖ్య ఇంకా తెలియరాలేదు.

కుమారి అన్నా పగద సౌదామిని మొన్న రష్యన్ పెడీరాతి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ సమక్షంలో భరతనాట్యప్రదర్శనం ఇచ్చింది. రాష్ట్రపతి కుమారిని అభినందిస్తున్న దృశ్యం.

అణ్వస్త్రపరీక్షల నిషేధం:

తటస్థరాజ్యాల రాజీపథకం ప్రకారం రష్యా కొత్త ఒప్పందం

జెనీవాసభలో ప్రతిపాదించే అవకాశం

జెనీవా, మే 7: 17 రాజ్యాల నిరాయుధీకరణమహాసభ సర్వసభ్యత నిధి సమావేశం నేడిక్కడ జరిగినప్పుడు తటస్థరాజ్యాల ప్రతిపాదనలు గర్భితమైవున్న అణ్వస్త్రపాటవ పరీక్షనిషేధ ఒప్పందం ముసాయిదాను సోవియెట్ రష్యా ప్రతిపాదించవచ్చునని ఒక పాశ్చాత్యవర్గం ద్వారా తెలియవచ్చింది.

ఎనిమిది తటస్థరాజ్యాలు ప్రతిపాదించిన రాజీపథకం ఆధారంగా రష్యనులు కొన్ని ప్రతిపాదనలు సూచించడం విశేషమే జరుగదని మరికొన్ని పాశ్చాత్య వర్గాలు పేర్కొన్నవి. రాజీ పథకంపై రష్యనులు, పాశ్చాత్యులు ఒక్కొక్కరిగా భిన్నం చెబుతున్నందున పత్రికలితాలేమీ వుండక పోవచ్చునని కూడా వీరన్నారు.

రహస్య అణ్వాయుధ పరీక్షల నివారణకు అంతర్జాతీయ ప్రత్యక్ష పరిశీలనలు వుండాలని ఆపథకం అభిలషిస్తున్నట్లు బ్రిటన్, అమెరికాలు వాదిస్తున్నవి. అనుమానాలకు గురైన దేశం యొక్క ప్రభుత్వం అహ్వానిస్తేనే తనిఖీలు వుండాలని ఆ పథకం విశదపరచుతున్నట్లు రష్యా వాదిస్తున్నది.

మంగళవారంనాడు అగ్రరాజ్యత్రయ ఉపసంఘం తటస్థరాజ్యాల పథకం ఆధారంగా సంప్రతింపులు కొనసాగిస్తుంది.

శాంతికి ప్రాతిపదిక అస్త్రాలలో పోటీకి స్వస్తి

ఉప్సాలా, (స్వీడన్), మే 7: ఆయుధ నిర్మాణంలో పోటీకి స్వస్తి చెప్పవలసిందని ప్రాక్పశ్చిమ రాజ్యాలకు విక్సరాజ్య సమితి శాశ్వతక ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ విజ్ఞప్తి చేశారు.

హోమర్ షెల్ స్వస్థలమైన ఉప్సాలాలోని విశ్వ విద్యాలయ విద్యార్థుల సమావేశంలో శ్రీ థాంట్ ప్రసంగిస్తూ "ఆయుధ నిర్మాణంలో పోటీకి స్వస్తి చెప్పేందుకు ముందు ఒడంబడికలు సాధిస్తే తప్ప శాంతిభద్రతలకు ఆస్కారంలేదని గ్రహించవలసిన సమయు మాసన్నమైనది" అని అన్నారు.

ప్రాక్పశ్చిమ అగ్రరాజ్యాలకు చిన్న దేశాలు సంధాన కర్తలుగా వుండాలని, ఒక రాజ్యవర్గం అభిప్రాయాలను మరొక రాజ్యవర్గానికి చిన్న రాజ్యాలు వివరించి, సద్బుద్ధిచెప్పి, సమతి బలాన్ని పెంచవలెనని ఆయన కోరారు.

ప్రపంచాన్ని భయాం దోళనలలో చిరకాలం వుంచడం తమ అభిమతం కాదని రాజనీతిజ్ఞులు విస్పష్ట ప్రకటన చెయ్యవలె నన్నారు.

ప్రపంచాన్ని అలక్ష్యం చేసిన అమెరికా

అణ్వాస్త్ర పరీక్షలపై టిటో నిశిత విమర్శ

బెల్గ్రేడ్, మే 6: ప్రపంచం లోని ఇతరరాజ్యాలగతి ఏమికానో ఆలోచించక, అవి తనుగురించి ఏమి అనుకొంటవి అనే ఆలోచనైనా లేక, భావి తరాల వారికి ఎటువంటి ముప్పురాగలదో అనే చింత అయినా లేకుండా అమెరికా అణ్వాయుధ పాటవ పరీక్షలను జరపడాన్ని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు ఖండించారు. రష్యాకూడా బహుశా పరీక్షలకు తిరిగి ఉపక్రమించవచ్చునన్నారు.

ఉత్తర యుగోస్లావియాలో నిప్పిమిస్ సమీపానకల భారీ జలవిద్యుత్కేంద్రానికి టిటో ప్రారంభోత్సవం జరుపుతూ తలపెట్టినవేవో కొనసాగిస్తాము. కొన్ని పరీక్షలు జరుపబోము అని కొందరు రాజకీయవేత్తలు చేస్తున్నవాదం ఆమోదార్హంకాదన్నారు.

బిరోహా సమష్టి విపత్తివల్ల దెబ్బతినేరాజ్యాల ఆర్థికవిషయ మహాసభ నిర్వహణకు జరుగుతున్న సన్నాహాలు గురించి ఆయన ప్రస్తావించి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనడానికిఆసియా, ఆఫ్రికా, దక్షిణఅమెరికా రాజ్యాలన్నీ, కొన్ని బిరోహారాజ్యాలతోనూ ఒడంబడికలు చేసుకోదగునన్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసువాదులపై చర్యకు నిర్ణయం

ఎన్నికలలో విరుద్ధప్రవర్తన ఫలితం

లక్నో, మే 6: క్రిందటి సార్వత్రిక ఎన్నికల్లో క్రమశిక్షణా రహితంగా వ్యవహరించిన కాంగ్రెసు ప్రముఖులందరిమీదా క్రమశిక్షణచర్య తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

ఎన్నికపదవులు, తదితర ముఖ్యమైన పదవులు నిర్వహిస్తున్న వారుగూడా వీరిలో ఉన్నారు.

శ్రీ ఎ. బి. జైన్ అధ్యక్షత వహించిన కారణ్యవర్గమండలి సమావేశం, తనకు అందిన ఫిర్యాదుల నన్నిటినీ యిద్దరు సభ్యులుగల ఒక పరిశీలక సంఘానికి నివేదించింది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాగూడా యీ సమావేశానికి హాజరైనారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభ మాజీ సభాపతి శ్రీ ఎ. జి. ఖేర్, ఫైనాన్సు పరిపాలనాశాఖమంత్రి శ్రీ విచిత్రనారాయణ్ సిన్హా, ఆయన నిర్వాహకులైన యీ పరిశీలక సంఘం ఒక మూడంగోజులో తమ నివేదికను సమర్పిస్తుంది.

ఉత్తరప్రదేశ్ లో దాదాపు వెయ్యిమంది కాంగ్రెస్ వాదులపై ఫిర్యాదులు ఉన్నాయి. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు యింతేకుమారు 168 మంది తిరుగుబాటు కాంగ్రెసువాదులను బహిష్కరించి ఉన్నారు.

శంకరజయంతి వుత్సవాలు

హైదరాబాద్, మే 3: ఆంధ్ర రాజధాని నగరము విద్యానగర్ లోని శంకర మఠములో శంకర జయంత్యుత్సవాలు మే 4 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు జరుగుతాయి. ప్రతిరోజు ప్రస్తానత్రయ భాష్య కాలక్షేపాలు, యజుర్వేద పారాయణము శంకర దిగ్విజయ కాలక్షేపము, పూజలు అభిషేకాలు జరుగును. సాయంత్రము శ్రీ లంక సీతారామ శాస్త్రి ప్రవచనాలు చేస్తారు. 6 వ తేదీన శ్రీ శారదాదేవికి 8 వ తేదీన శంకర భగవత్పాదులకు ప్రత్యేక పూజలు జరుగుతాయి.

గో. జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం

తాడేపల్లిగూడెం, మే 5: ఉభయ గోదావరిజిల్లాల పట్టభద్రుల నియోజక వర్గమునుండి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పెంటపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పసల సత్యనారాయణ పోటీ చేస్తున్నారని తెలిసింది. (స్వ. వి.)

రాష్ట్రాలకు అధికారం, ఆర్థిక వనరులు ఎక్కువ ఉండాలి

తమిళనాడు కాంగ్రెస్ సమావేశంలో శ్రీ టి. టి. కృష్ణమాచారి సూచన

మద్రాస్, మే 6: రాష్ట్రప్రభుత్వాలకు ఎక్కువ అధికారాలు ఆర్థిక వనరులు వుండాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ చెప్పారు.

తమిళనాడు కాంగ్రెసు సర్వసభ్య సమావేశములో మాట్లాడుతూ రాష్ట్రాల అధికారాలను అధికముచేసే నిమిత్తము రాజ్యాంగమును సవరించాలని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

రాజ్యాంగమును రచించునప్పుడు అధికారాల పంపిణీ విషయంలో నిర్దుష్టమైన భావాలు లేవనీ, 15 ఏళ్ళ అనుభవముద్వారా అధికారాల పునః పంపిణీ చేయడము అవసరముగా కనిపిస్తోందని ఆయన అన్నారు.

అంతర్రాష్ట్ర వర్తకులను తగించే నిమిత్తము కేంద్రానికి కొన్ని విషయాలలో ఎక్కువ అధికారాలు వుండాలని కూడా శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

"ఈనాడు మనము ఒక రాష్ట్రము సముద్రపాలు అవుతున్న నీటిని త్రాగేందుకు మరొక రాష్ట్రానికి ఇచ్చేందుకు నిరాకరిస్తూ వుండటము చూస్తున్నాము. ఇట్లాంటి విషయాలలో కలుగజేసుకొని సక్రమంగా పంపిణీచేసే అధికారము కేంద్రానికి వుండాలి" అని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజు ఇటీవలి సార్వత్రిక ఎన్నికఫలితాలను సమీక్షిస్తూ 12 స్థానాలు తగ్గి నా కాంగ్రెసుకు గతి ఎన్నికల్లోకం[illegible] వాయని అ[illegible]

"[illegible] యం. [illegible] నందో[illegible] (గెలు[illegible]

[illegible] మును ఖండించాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ యం. భక్తవత్సలం ఆర్థికమంత్రి మాట్లాడుతూ తమకువచ్చిన 34 లక్షల ఓట్లు ద్రవిడనాడు విభజనకు వచ్చినవి కావని డి. యం. కె. నాయకులే అంగీకరించినట్లు చెప్పారు. విభజనకు 20 లక్షలమంది ఓటు చేసివుంటారని వాదన (డి. యం. కె.) అభిప్రాయ పడుతున్నట్లుకూడా తెలుస్తోందని అన్నారు.

ప్రారంభోత్సవములో శ్రీ ఆ. కృష్ణస్వామి నాయుడు శ్రీ అలగేశన్ స్థానే తమిళనాడు కాంగ్రెసుకు శాశ్వతక అధ్యక్షులుగా ఎన్నికైనారు. నూతన అధ్యక్షుని ఎన్నిక డిసెంబరులో జరుగుతుంది.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, మే 3: పరిశ్రమల శాఖ మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యగారు 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు అల్వాల్ నుంచి బయలుదేరి కనకమామిడి, చేవెళ్ల తాలూకా, హైదరాబాద్ జిల్లాకి వెళ్తారు. అదేరోజు రాత్రి 10 గంటలకు అల్వాల్ తిరిగి వస్తారు.

మంత్రిగారు మర్నాడు మే 10 వ తేదీన ఉదయం 9 గంటలకు అల్వాల్ నుంచి బయలుదేరి ఇబ్రహీంపట్నం వెళ్తారు. అదేరోజు రాత్రి 8 గంటలకు అల్వాల్ కు తిరిగివస్తారు.

పురపాలకశాఖ మంత్రి శ్రీ ఆంపాటి వెంకట్రామయ్యగారు మే 10 వ తేదీ నగరు 10—30 గం. లకు విశాఖపట్నానికి [illegible] విమానంలో బయలుదేరి వెళ్తారు. శ్రీకాకుళం, విజయనగరములలో [illegible] మే 17 వ తేదీ సాయంత్రం నిముషములకు హైదరాబాదు [illegible]రు.



ఇటీవల కాకినాడలోని మూగబధిరుల ప్రభుత్వపాఠశాల వారి కోత్సవ సభలో తీసిన ఛాయాచిత్రం; ఎడమనుంచి: శ్రీ ఎం. మోహనరావు (పాఠశాల ప్రధానోపాధ్యాయుడు), శ్రీమతి కే. సుబ్రహ్మణ్యేశ్వరి (తూ॥ గో॥ జిల్లా విద్యాశాఖాధికారి), శ్రీ వీ. ఎస్. ఎస్. మూర్తి (విద్యాశాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టరు), శ్రీమతి వి. ఎస్. ఎస్. మూర్తి సతి.

పంకాలు బల్బుల సంఖ్యను సగానికి తగ్గించుకోవాలి

విద్యుచ్ఛక్తి కొరతసమస్య: ఆంధ్ర వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 6: తమ అవసరాలకుమించి ట్యూబ్ లైట్లు, బల్బులు వాడుతున్న గృహాలు తమ వాడకాన్ని 50 శాతం తగ్గించుకోవాలనీ, ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లలోని గృహాలలో చాలాభాగం, ముఖ్యంగా పని ముమ్మరంగా ఉన్నప్పుడు అవసరమైన వాటికంటే ఎక్కువ బల్బులను ఉపయోగిస్తున్నాయనీ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమ మండలుల సమాఖ్య, విద్యుచ్ఛక్తి సప్లయి విషయంలో జంటనగరాలు యిప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించటానికి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి పంపించిన ఒక విజ్ఞప్తిపత్రంలో సూచించింది.

ఆంధ్రప్రదేశ్ సమాఖ్య సూచించిన యీ పథకంలో ఏడు అంశాలు ఉన్నాయి.

విడవకుండా పనిచేస్తున్న పరిశ్రమలు మినహా, మూడు అంచెలుగా పనిచేస్తున్న మిగతా పరిశ్రమలు, ముందుగా నిర్ణయించుకున్న రోజుల్లో (ఆదివారాలుగాక) మూసివేయవచ్చునవీ, ఆవిధంగా వాటినుంచి విడుదలఅయ్యే విద్యుచ్ఛక్తిని యితర ఉపయోగాలకు లభింపజేయవచ్చునవీ యీ సమాఖ్య యింతో సూచనచేసింది. ఇక రెండంచెల పరిశ్రమల విషయంలో, అవి రాత్రి 10 గంటలనుంచి ఉదయం 6 గంటలవరకు పనిచేసేటట్లు, అంచెలను (షిఫ్టులు) మార్చాలని విద్యుచ్ఛక్తి శాఖ సూచించింది. ఇలా చేయటంలో, పనివారి ఆరోగ్యాన్ని పరిశీలించవలసి ఉంటుందని సమాఖ్య భావిస్తున్నది. పని ముమ్మరంగా సాగేసమయంలో పరిశ్రమలు తమ వాడకంలో 20 శాతం స్వయంగా తగ్గించుకునే పద్ధతిని నిర్ణయించుకోవాలి. వీటితోపాటు ప్రత్యేక ఏర్పాటుపై వారానికి ఒకరోజు మొప్పున మూసివేయవలసినదిగా పరిశ్రమలను కోరాలి" అని యీ విజ్ఞప్తిపత్రం సూచిస్తున్నది.

ఇందులోని యితర సూచనలు యీ విధంగా ఉన్నాయి: చెలవు రోజుల్లో తప్ప యితర రోజుల్లో రోజు విడిచి రోజు పనివతి డిగా ఉండే వేళల్లో పాయంత్రం (6 గంటల మొదలు 9 గంటల వరకు) విద్యుచ్ఛక్తి వినియోగించవద్దని సినిమాహాలు యజమానులను అడగాలి. ఇలా అడగటంలో సినిమాహాలులు తమ స్వంత కష్ట్యుత్పాదక యంత్రాలను (డీజెల్ లేదా పెట్రోలు) వెలగొల్పుకోటానికి అనుమతించాలి. పని వతి డిగా ఉండే సమయాల్లో అడ్వర్టయిజింగ్, నియోన్ సైన్లను ఆపు చేయాలి. వీధి లైట్లను వీలైనంతవరకు తగ్గించి వేయాలి. ఇంకా విద్యుచ్ఛక్తిని బాగా తగ్గించి వాడుకునే వారికి బహుమానాలను, అమితంగా వాడేవారికి శిక్షలను విధించేటట్లు అవకాశం కల్పించాలి.

ఈ సూచనలు, ప్రజల యిబ్బందులను కొంతవరకు తగ్గించటానికిమాత్రమే తోడ్పడతాయంటూ, రోజు రోజుకు పెరిగిపోతున్న రాష్ట్ర అవసరాలను తీర్చటానికివిద్యుదుత్పత్తిని పెంపొందింపజేసే ప్రధాన సమస్యను అనతికాలంలో పరిష్కరించాలని యీ విజ్ఞప్తిపత్రం కోరింది. ఎత్తో జనరేటర్లను, పాకిజా సెట్టును ప్రభుత్వం తెప్పించి ఆట్టే కాలవిలంబన చేయకుండా సప్లయిచేయాలి.

1959 లో ఆంధ్రప్రదేశ్ లో 192 మెగావాట్ల విద్యుత్తుతయారయ్యేది. ఇది 1960 లో 206 మెగావాట్లకు, 1961 లో 213 మెగావాట్లకు పెరిగింది. 1962 లో యథాతథంగా నిలిచి ఉంది. దీనిని బట్టి కాలగతి సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ లో విద్యుదుత్పాదకతకి 21 మెగావాట్లు మాత్రమే పెరిగింది. రాష్ట్రంలో కొలకొల్పబడిన విద్యుత్కేంద్రాల నుంచి 213 మెగావాట్ల శక్తి జనించగలదన్నప్పుడు యీ మొత్తాన్ని ఉత్పత్తి చేయటం సాధ్యమని కొందరు, సగటు ఉత్పత్తి యింతకంటె యింకా చాలా తక్కువే ఉండవచ్చు.

మంత్రికి సమర్పించబడిన యీ విజ్ఞప్తిపత్రం యింకా యీ విధంగా వివరించింది. "ఉత్తరోత్తరా కనీసం మూడవ ప్రణాళికా కాలానికి తయారుచేయబడిన ప్రతిపాదనలనుబట్టి ఆంధ్రప్రదేశ్ కు 488 మెగావాట్ల శక్తి లభించగలదని తెలుస్తున్నది. భారీపారిశ్రామిక పథకాలతోకూడిన మూడవ ప్రణాళికను మనము విద్యుచ్ఛక్తి కొరతతో ప్రారంభించాము.

రామగుండం, కొత్తగూడెం, హైదరాబాద్, తదితర స్థలాలవద్ద కొలకొల్పనున్న విద్యుచ్ఛక్తి కేంద్రాలు యింకా ప్రారంభం కావలసిఉన్నాయి. వీటికంటే ఆగ్గలు యివ్వలేదని తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి అవసరాలనుకేంద్రఅందజేవాపనివిజలకు విద్యుచ్ఛక్తి సంఘం మనరాష్ట్రానికి 1961-'62 లో 240 మెగావాట్లు కావలసి ఉంటుందనీ 1965-'66 లో యీసంఖ్య 675 మెగావాట్లకు హెచ్చుతుందనీ సూచించింది. మనం అందజేయగలిగినదానికన్నా మనకు అవసరమనీ అనుకున్నా, మనము చాలా వెనుకపడి ఉన్నామనీ, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి విషయంగా కార్యక్రమం అమలుపరిచినా అవసరానికి తగిన విధంగా అమలుజరిగినా అప్పటికీ మనం కంటా 187 మెగావాట్లు తక్కువగుంది.

1965-66 వాటికి అంచనావేసిన 675 మెగావాట్లు మనకు పూర్తిగా చాలదు. ఈ మొత్తాన్ని 850 మెగావాట్లకు హెచ్చించాలని మా అభిప్రాయము. అంటే యిప్పుడు నిర్మాణంలోఉన్న పథకాలకు మరో 862 మెగావాట్ల శక్తి నిజోడించాలన్నమాట. మనరాష్ట్రం శీఘ్రంగా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా థర్మల్ శక్తిని, పిమ్మట ఉత్పన్నమయ్యే లోటుపాట్లను భర్తీ చేసుకోటానికాను జలవిద్యుచ్ఛక్తి మీద ఆధారపడి ఉండకూడదు. ఒక విద్యుత్పత్తికాలికను మనము రూపొందించుకోవాలి. ఈ రాష్ట్రంలో బొగ్గు విస్తారంగా లభిస్తుంది. విశాఖపట్నంలో నూనెపుడ్డి కర్మాగారం ఒకటి ఉన్నది. రాష్ట్రంలోని యీ రెండు పరిశ్రమల్లో లభించే వస్తుసంపదతో థర్మల్ ప్రక్రియద్వారా విద్యుచ్ఛక్తిని పెద్దపెద మొత్తాలలో సులభంగా ఉత్పత్తి చేసుకోగలమని మావిశ్వాసము."

పూర్తిగా పన్నులు వసూలు చేసిన పంచాయతీలు

అల్లగడ్డ, మే 6: మల్లారెడ్డి వేదనగర్ పంచాయతీసమితి ప్రాంతంలోని ఈ క్రింది 20 గ్రామాల పంచాయతీలు పన్నులు నూటికి నూరుపాళ్ళు వసూలు చేసినవని సమితి పంచాయతీల నిర్వహణ శాఖాధికారి శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి తెలియజేశారు.

గ్రామాలు:—అల్లగడ్డ, చాగలమర్రి, దీబగుంట, వనికిందిన్నె, ఒంటి వెంగల, కామినేనిపల్లి, తేళ్లపురి, గోస్పాడు, కోటపాడు, ఎం. కృష్ణాపురం, యాళ్లూరు, చింతకొమ్ముల దిన్నె, గొట్లూరు, గోపాలపురం, జూనేపల్లి, రాంపల్లి, కానాలపల్లి, మద్దూరు, బ్రాహ్మణపల్లి, కలుగొట్లపల్లి. (ఎ. వి.)

16"
టేబుల్ ఫ్యాన్
అందచందాల
ఉషా
టేబిలు ఫ్యాన్
పొగడైన శ్రీముఖైనా గాడ్పు
వేర్వేరు రంగులలో దొరకును
ఉషా ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్
ఎజంట్లు: మెసర్సు. ఉషా సేల్సు ప్రైవేట్ లిమిటెడ్,
120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

ది హైదరాబాదు సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్

1962 జూలై 1 మొదలు కో-ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి, గన్‌ఫౌండ్రీ, హైదరాబాదునందు జరుపబడు మరునటి సెషన్, జూనియర్ కో ఆపరేటివ్ సర్టిఫికేట్ పెర్సనల్ (నాన్ ఆఫీసర్) కోర్సునందు శిక్షణ పొందుటకు ప్రవేశములకై దరఖాస్తులు కోరబడుచున్నవి. కోర్సుయొక్క కాలపరిమితి 1962 జూలై మొదలు 1963 మే వరకు 11 నెలలు. ప్రవేశమునకు కనీస సామాన్య అర్హతలు హెచ్. హెచ్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. ఉత్తీర్ణత. అభ్యర్థులకు 1962 జూలై 1 కి, 16 సంలోపు వయస్సు పూర్తియై యుండవలెను. ఎన్నుకోబడిన అభ్యర్థులు ప్రవేశకాలమందు లంప్‌సం ఫీజుగా రూ. 75/— చెల్లించవలెను. (వెలకు రూ 5/— హాస్టలు ట్యూషన్ ఫీజు రూ. 55/— ప్రవేశ ఫీజు రూ. 10/— మరియు స్టైనల్ పరీక్ష ఫీజు రు 10/— మొత్తము రూ. 75/—) ప్రవేశపు దరఖాస్తులు సెక్రటరీ, ది హైదరాబాదు సెంట్రల్ కో—ఆపరేటివ్ యూనియన్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాదు వారికి 1962 జూన్ 25 లోగా పంపవలెను. దరఖాస్తు ఫారములకై ఫారం 1 టికి రూ. 50 న. పై. చెల్లించి సెక్రటరీ, హైదరాబాదు సెంట్రల్ కో—ఆపరేటివ్ యూనియన్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాదువారి వద్దనుండి పొందవచ్చును.

సెక్రటరీ

ఏ. ఐ. ఫ్రూటీ ఆనందకరమైనవి, పుష్టికరమైనవి ఎన్నుకొనుటకు

6 రుచులలోగంపు

- పైనాపిల్
- ఆరెంజ్
- చెర్రీ
- పేరన్
- నట్స్
- తేనెపండు

అందరికీ అనర్హైన ఎందు

ఏ ఐ ఫ్రూటీని

ఎగురు చూడండి

ఏ ఐ ఫ్రూటీలోనే

మీ అభిమాన క్రికెట్ స్టార్స్ కార్టూన్ బొమ్మలు వున్నవి.

కలకత్తా కనెక్షనరీ వర్క్స్
బొంబాయి-16

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.



ప్రపంచంలోనే వుండుటి ఉత్పాదకరమా? ఆ, లైఫ్‌బాయ్ ఆరోగ్యకరమైనదే ... ఉక్కపోతగాను, బిర్రకంగాను వుండుటచే నొదిగించి హాయి గొలుపుటకు ... మురికిరోగం క్రిములను తొలగించుటకు లైఫ్‌బాయ్‌వంటి సాధనమేలేదు. చిన్న, పెద్దలూ, పిల్లలూ ఒకటిగా ఆరోగ్యవంతులే ... కుటుంబంలో అందరి క్షేమం ఆరోగ్యవంతులే.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LB-XII TL